క్లుప్తంగా

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం



కొల్లాపూర్/పీపనగండ్ల: కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం చేకూరుతుందని కొల్లాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన ప్రచార ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జూపల్లికి మద్దతుగా ఆపార్టీ కార్యకర్తలు ప్రచారం చేశారు. అంతకుముందు మాదాసి, మాదారి కురువల ఆత్మీయ సమ్మేళంలో జూపల్లి పాల్గొన్నారు. అదేవిధంగా పీపనగండ్ల మండలంలోని గోవర్ధనగిరిలో ప్రచారం చేశారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

పీపనగండ్ల: బొల్లారం సర్పంచ్ పద్మమ్మ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో జూపల్లి కృష్ణారావు అనుచరులుగా ఉన్న ఆమె ఇటీవలే బీఆర్‌ఎస్‌లో చేరారు. తిరిగి కొద్ది రోజులకే మరోమారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ నాయకుడు సుదర్శన్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

బీజేపీలోకి..




ఊట్కూర్: మండలంలోని బాపూర్ చెందిన సింగల్ విండో డైరెక్టర్ వెంకట్‌రెడ్డి ఆదివారం బీజేపీ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జలంధర్‌రెడ్డి మాట్లాడుతూ 30న అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, రమేష్, అంజనేయులు, కిష్టప్ప, ఉషనప్ప పాల్గొన్నారు.

బీజేపీకి వ్యతిరేకంగా పనిచేయండి



పెబ్బేరు రూరల్: వనపర్తి జిల్లాలో బీజేపీకి వ్యతిరేకంగా పనిచేసి ఓట్లు పడకుండా చూడాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పుట్ట ఆంజనేయులు పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం రాజు అధ్యక్షతన వనపర్తి నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీని ఓడించాలని, వనపర్తిలో బీజేపీకి ఓటు వేయొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విచ్ఛిన్నకర శక్తి బీజేపీ అని అన్నారు. బీజేపీ పెరగడం అంటే దేశ విచ్ఛిన్నానికి కారణం అవుతుందని విమర్శించారు. మైనార్టీల పైన దాడులు పెరుగుతున్నాయని, మను ధర్మశాస్త్రాన్ని అమలు చేస్తారని అలాంటి పార్టీకి వర్గీకరణ పేరుతో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కలవడం, రిజర్వేషన్లు ఉండొద్దని కోరుకుంటున్న బీజేపీకి ఓట్లు వేయాలని చెప్పడం ఎంత వరకు సబబని విమర్శించారు. దేశ సందను కారు చౌకగా అదాని,అంబానీలకు అప్పనంగా అప్పజెబుతున్నారన్నారు. రాష్ట్రంలో 20 స్థానాలు గెలిస్తే బీజేపీదే అధికారమని మాట్లాడుతున్నారు. అంటే 40 మంది ఎమ్మెల్యేలను కొని ఇతర రాష్ట్రాల్లో ఏ పద్ధతుల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తామో అదేవిధంగా ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేయడం అనేది ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. సమావేశంలో కురుమయ్య, బాలయ్య, రాములు, భాజా, భాస్కర్, మదన్, పరమేశ్వరాచారి, ఉమా, బాలస్వామి, వెంకటయ్య పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. ప్రజాసేవకే ఉంటాం



మక్తల్: ఒక్కసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించి ఆశీర్వదిస్తే నియోజకవర్గ ప్రజలకు నిరంతరం ప్రజా సేవలో ఉంటామని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వర్కటం జగన్నాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలం మందిపల్లిలో ప్రచారం చేసి మాట్లాడారు.. గ్రామానికి తాగునీటి కోసం రూ.10లక్షలు ఖర్చుచేయనున్నట్లు తెలిపారు. మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికోసం కృషిచేస్తాని అన్నారు. పేద విద్యార్థులకు ఉచితంగా సేవకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఎస్పీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మద్యం పట్టివేత

కృష్ణా: మండల చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం గోవా నుంచి తీసుకొచ్చిన 9.5 లీటర్ల మద్యం లభించిందని ఎక్సైజ్ సీఐ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

ఆదరిస్తే అండగా ఉంటా..



మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

వనపర్తి/వనపర్తిటౌన్/పెబ్బేరు రూరల్: అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా మారిన నిరంజన్‌రెడ్డిని ప్రజలు మరోసారి ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి నిరంజన్‌రెడ్డి కుమార్తె తేజస్విని ఓటర్లను కోరారు. బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని 5వవార్డు వశ్యాతండాలో ప్రచారం నిర్వహించారు. గత పాలకుల హయంలో వశ్యాతండాకు సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు శాశ్వత రోడ్డు వచ్చిందన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం, విద్యాలయాల ఏర్పాటుకు ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. పట్టణ ప్రజల చిరకాల కల అయిన రోడ్ల విస్తరణకు అందరినీ ఒప్పిస్తూ ఇప్పటికే చాలా



వనపర్తిలో ప్రచారం చేస్తున్న తేజస్విని

రూట్లల్లో పనులు పూర్తి చేశారని చెప్పారు. నిరంజన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూడలేక అవినీతి ఆరోపణలు చేస్తున్నారని, ఎవరు అభివృద్ధి చేస్తారో, ఎవరూ అవినీతి చేస్తారని ప్రజలకు తెలుసని చెప్పారు. కార్యక్రమంలో రాజునాయక్, గోపాల్ నాయక్, మన్యం నాయక్, గోవిందునాయక్, రవీందర్ నాయక్, పుల్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం..

శ్రీరంగాపురం, పెబ్బేరు మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటికి తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో విష్ణునాయుడు, గొల్ల రమేష్, నరేష్, రాజశేఖర్‌గౌడ్, పరశరాం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

శ్రీరంగాపురం మండల కేంద్రంలోని బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, పెబ్బేరుకు చెందిన రజక సంఘం సభ్యులు ఆదివారం వనపర్తిలోని మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో గొని బుచ్చారెడ్డి, కోదండ రామిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని 19వ వార్డుకి చెందిన సుమారు 30 మంది బీజేపీ యువత ఆదివారం మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మంత్రి తన నివాసంలో వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం



వనపర్తిలో నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

వనపర్తిటౌన్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలో రాజ్యాంగ ఆమోదిత దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు బాబాసాహెబ్ అంబేద్కర్ 60దేశాల రాజ్యాంగాలను అధ్యాయనం చేసి దేశానికి కావాల్సిన అతిపెద్ద లిఖిత పూర్వకమైన రాజ్యాంగాన్ని రచించి దేశ గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటారని చెప్పారు. కార్యక్రమంలో గంధం నాగరాజు, బాలేమియా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: మండలంలోని కేతేపల్లిలో సీపీఐ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జాతీయ మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాడు కృష్ణవేణి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ మాట్లాడారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సమానత్వం, స్వేచ్ఛ వాక్ స్వాతంత్ర్యం హక్కులు ప్రజలకు ఈ రాజ్యాంగ ద్వారానే లభించాయన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో చెన్నయ్య, రేవతి, కుర్మయ్య, పెంటయ్య, రాజగౌడ్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: మండలంలోని మూలమల్లలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రశాంతి, ఎంపీటీసీ శ్యామల, వేణుగోపల్‌రెడ్డి, మహబూబ్‌పాష, భీమన్న, ఆనంద్‌గౌడ్, కురుమూర్తి పాల్గొన్నారు.



కేతేపల్లిలో..



మూలమల్లలో..

సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమ పాలన



తిప్పడంపల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఆత్మకూర్: మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం మరోసారి ఓట్ల రూపకంలో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అబద్దపు హామీలతో కాంగ్రెస్, మతవిద్వేషాలను రెచ్చగొట్టేందుకు బీజేపీ నాయకులు వస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో ఆడ కూతుర్లకు కేసీఆర్ మావయ్యగా మారారని, ఖాళీ స్థలం ఉన్నవారందరికి గృహలక్ష్మి పథకం ద్వారా సొంత ఇంటికల సాకారం కాబోతుందని అన్నారు. నియోజకవర్గంలో బీడుబారిన లక్షల ఎకరాలు నేడు సాగులోకి వచ్చాయన్నారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ మూడోసారి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని పేర్కొన్నారు.

ఆలయాల్లో కార్తీక పూజలు

అమరచింత: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని పట్టణంలోని శివాలయం, భక్త మార్కండేయ ఆలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు. కార్తీకమాసంలో పవిత్రంగా నిర్వహించే పూజలను ప్రతి ఏడాది క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని ఆలయ నిర్వాహకులు తెలిపారు.



మార్కండేయ ఆలయంలో దీపాలను వెలిగిస్తున్న మహిళలు

సభను విజయవంతం చేయండి

అమరచింత: రాజాసింగ్ పర్యటనను విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు కలిసి రావాలని కర్ణాటక కోలార్ ఎంపీ మునిస్వామి పిలుపునిచ్చారు. పట్టణంలో బీజేపీ నాయకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. మక్తల్ నియోజకవర్గ అభ్యర్థి జలేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారంలో పాల్గొనేందుకు గోషామల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మండల కేంద్రానికి సోమవారం రానున్నట్లు తెలిపారు. పట్టణంలో రోడ్‌షోతో పాటు కార్నర్ మీటింగ్‌లలో పాల్గొంటారన్నారు. కాగా ఈ సందర్భంగా బీజేపీ నాయకులు హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు.

బీఆర్‌ఎస్‌తోనే కొల్లాపూర్ అభివృద్ధి

కొల్లాపూర్: బీఆర్‌ఎస్ పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యేను పలువురు నాయకులు కలిశారు. చిన్నంబావి మండలం పెద్దమారూరు చెందిన సత్యం నాయుడు, శివకృష్ణ, వెంకటాంపల్లి చెందిన పగిడాల మనోహర్, కాటం రవికుమార్‌తో పాటు పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. సింగోటంలో గౌడసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఆదిరాల యాదన్నగౌడ్‌తో పాటు గ్రామాల నాయకులు 30 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగుతుందన్నారు.

కొల్లాపూర్‌లో ప్రచార ర్యాలీ..

పట్టణంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారాలు నిర్వహించారు. ఎమ్మెల్యే తల్లి బిచ్చమ్మ సంతబజార్‌లో ప్రచారం చేపట్టారు. వార్డుల్లో ప్రచారాలు నిర్వహించిన అనంతరం సాయంత్రం పట్టణంలో బీఆర్‌ఎస్ శ్రేణులు భారీ ప్రచార ర్యాలీ నిర్వహించారు.

ఇంటింటి ప్రచారం..

పాన్‌గల్: కొల్లాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలల్లో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మి, వెంకటయ్యనాయుడు, లక్ష్మి, ఠాకూర్‌నాయక్ పాల్గొన్నారు.



తూంకుంటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

ఏజెంట్ల పాలనకు చరమగీతం పాడాలి..

పీపనగండ్ల, తూంకుంట, సంగినేనిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దీర్ఘ కాలిక సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ అభ్యర్థి అబద్దపు వాగ్దానాలతో ప్రజలను మోసగించాలని చూస్తున్నారని అన్నారు. ప్రజా అవసరాల కోసం రోడ్లు, బ్రిడ్జిల పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజా అవసరాలను తీర్చామని తెలిపారు. గ్రామాలలో ఏజెంట్ల పాలనకు చరమగీతం పాడి మరో మారు బీఆర్‌ఎస్ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్‌రావు, రామన్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచార ర్యాలీ



ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

బీఆర్‌ఎస్, బీజేపీ ఒక్క గూటి పక్షులే



అమరచింతలో ప్రచారం నిర్వహిస్తున్న వాకిటి లలిత, కాంగ్రెస్ నాయకులు

అమరచింత/మాగనూరు: కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తే నిత్యం నియోజకవర్గ ప్రజల వెన్నంటూ ఉంటూ నిరంతరం ప్రజా సేవలో ఉంటామని మక్తల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత అన్నారు. పట్టణంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాజవళి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలతో పాటు దేవాలయల్లో పూజలు, చర్చిలో ప్రార్థనలను నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రజలను కులాల వారిగా విభజించి వారిలో మత విద్వేషాలను రగిలిస్తున్న బీఆర్‌ఎస్, బీజేపీలు ఒక్కగూటి పక్షులన్నారు. దేశ ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయన్నారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చుతున్నామని ప్రగల్భాలు పలుకుతున్న సీఎం కేసీఆర్ తన ఫాంహౌస్‌తో పాటు తమ భవనాలను బంగారు మయం చేస్తున్నాడని ఆరోపించారు. మక్తల్ నియోజకవర్గంలో ప్రజలు అభివృద్ధి జరగలేదని వాపోతుంటే స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచామని ప్రకటించుకోవడం ఎంత వరకు సమంజసం అన్నారు. నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్రూం నిర్మించలేని స్థితిలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉందన్నారు.



మాగనూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇంటింటి ప్రచారం..

మాగనూర్ మండల కేంద్రంలో వాకిటి శ్రీహరిని గెలిపించాలని కోరుతూ మండల కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. రాష్ట్రం, నియోజకవర్గం సంపూర్ణంగా అభివృద్ధి కావాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. పదేళ్ల తెలంగాణను బీఆర్‌ఎస్ పాలించిన కనీసం పేదలకు ఇళ్లు కూడా కట్టించాలేని దౌర్భాగ్య స్థితిలో ఉందన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి



పెంట్లవెల్లిలో ప్రచారం చేస్తున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు

పెంట్లవెల్లి: నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని కొల్లాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్లేని సుధాకర్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పలు కాలనీల్లో ఆయన రోడ్‌ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లేని మాట్లాడుతూ ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే కొల్లాపూర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. కంపెనీలను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తానన్నారు. కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్ర మంత్రుల సహకారంతో సోమశిల సిద్దేశ్వరం కేబుల్ బ్రిడ్జి, జాతీయ రహదారి తీసుకొచ్చానన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవకుడిలా పనిచేస్తానన్నారు. రాష్ట్రంలో బీజేపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అండగా నిలిచి సమస్యలు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. బీజేపీతోనే నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందన్నారు. పార్టీకి ప్రజలు మద్దతుగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో భరత్‌చంద్ర, బత్తిని కుర్మయ్య, ఖలీల్, ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి నిరోధకులను ఓడించండి

పీపనగండ్ల: కొల్లాపూర్ నియోజకవర్గంలో అధికారాన్ని అనుభవించి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అభ్యర్థులను ఓడించాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్‌ షోలో ఆయన ప్రసంగించారు. నియోజకవర్గ ప్రజలు ఆదరించి బీజేపీని గెలిపిస్తే వంద పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.

ఉచిత శిక్షణకు అర్హత పరీక్ష



పరీక్ష రాస్తున్న అభ్యర్థులు

పెబ్బేరు రూరల్: రాంకీ ఫౌండేషన్ , పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం ఫంక్షన్‌హాల్‌లో ప్రభుత్వ ఉద్యోగాల కోసం అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు అర్హత పరీక్ష నిర్వహించారు. ఇందులో 400 మంది అభ్యర్థులు పాల్గొన్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. మెళకువలతో పాటు కోచింగ్, ఉచిత భోజన వసతిని ఎంపికైన అభ్యర్థులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటేష్, మల్లేష్ పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్యను పెంచింది బీఆర్‌ఎస్సే

వనపర్తి/గోపాల్‌పేట/పెబ్బేరు రూరల్: రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పెంచిన ఘనత బీఆర్‌ఎస్ దేనని కాంగ్రెస్ అభ్యర్థి తూడి మేఘారెడ్డి ఆరోపించారు. ఆదివారం రేవల్లి మండలం కొంకలపల్లి, అనంతపూర్, ఏదుల, చీర్కపల్లి, గొల్లపల్లి, చెన్నారం, కేశంపేట, ఏదుట్ల, చాకలి పల్లి, ఎరగ్రట్టుతండా, గోపాల్‌పేట, తాడిపర్తి, మున్ననూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ఆయన సతీమణి, మంగపల్లి సర్పంచు శారద, నవనీత్‌రెడ్డి యువతతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి ఎన్నికల ప్రచారం చేపట్టారు.

అవినీతి ఎమ్మెల్యేను ఇంటికి సాగనంపుదాం..

అవినీతి ఎమ్మెల్యేను ఇంటికి సాగనంపే సమయం వచ్చిందని తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన గోపాల్‌పేట మండలంలోని కొంకలపల్లి, ఏదుల, గాంధీనగర్, చీర్కపల్లి, గొల్లపల్లి, చెన్నారం, కేశంపేట, ఏదుట్ల చాకల్‌పల్లి, గోపాల్‌పేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాట్లాడుతూ పేదలకు మూడెకరాల భూమి ఇస్తామని ఇవ్వలేదని, డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తామని కట్టించలేదని, ఉద్యోగాలు భర్తీ చేస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం భర్తీ చేయకుండా నిరుద్యోగుల ఉసురు పోసుకుందని అన్నారు.

గౌడ సంఘం మద్దతు

వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తూడి మేఘారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని గౌడకులస్తులకు గౌడసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ రామన్‌గౌడ్ పిలుపునిచ్చారు.



ఏదుట్లలో మాట్లాడుతున్న తూడి మేఘారెడ్డి